క్లుప్తంగా

సెల్ ఫోన్ అందజేత



సిరికొండ: మండలంలోని తూంపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్‌కు సెల్ ఫోన్‌ను శనివారం అందచేసినట్లు ఎస్సై ఎల్ రామ్ తెలిపారు. శ్రీకాంత్ నెల రోజుల క్రితం ఫోన్ పోగొట్టుకోగా పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. సీఈఐఆర్ యాప్ ద్వారా ఫోన్‌ను పట్టుకొని అప్పగించినట్లు ఎస్సై తెలిపారు. కానిస్టేబుల్ రాకేశ్ ఉన్నారు.

ఏచూరి మృతి తీరని లోటు

నిజామాబాద్ టౌన్: సీపీఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఆకస్మిక మృతి తీరని లోటని సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు సుజాత అన్నారు. జిల్లా కేంద్రంలోని నాగారం గోశాల వద్ద ఏచూరీ సంస్మరణ సభను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీదేవి, రజియా, జ్యోతి, పద్మ, రేఖ, అమృత తదితరులు పాల్గొన్నారు.

యోధుల త్యాగాలు మరువలేనివి

నిజామాబాద్‌సిటీ: రాజ్యాధికారంకోసం పోరాడిన యోధుల త్యాగాలు మరువలేనివని బీఎల్ఎఫ్ నేత దండి వెంకట్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సుభాష్‌నగర్‌లో పార్టీ కార్యాలయంలో సెప్టెంబర్ 17 గెరిల్లా పోరాటంలో అసువులు బాసిన అమరులకు నివాళులర్పించారు. బహుజన శ్రామిక జాతుల రాజ్యాధికార దినోత్సవంగా సెప్టెంబర్ 17న జరుపుకోవాలన్నారు. అణగారిన జాతులైన బీసీ, ఎస్సీ, ఎస్టీల చేత స్వయంపాలన, రాజ్యాధికారం కోసం వేల మంది బందూకులు పట్టారన్నారు. కార్యక్రమంలో బీఎల్ఎఫ్ నేతలు సబ్బని లత, జ్యోతి, ఆశబాయి, స్వాతి, రాజు, చంద్రగౌడ్, కేశవులు తదితరులు పాల్గొన్నారు.

గాండ్ల అశోక్‌కు నివాళి

ఖలీల్‌వాడి: మెండోరా మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త గాండ్ల అశోక్ మృతికి డీసీసీ అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి శనివారం నివాళి అర్పించారు. ఆయన మృతి పార్టీకి తీరని లోటని పేర్కొన్నారు.

శోభాయాత్ర రోడ్డుపై గుంతలు పూడ్చివేత



మోపాల్: మండలంలోని న్యాల్‌కల్‌లో ఆదివారం వినాయక నిమజ్జన శోభాయాత్ర సందర్భంగా రోడ్డుపై ఏర్పడిన గుంతలను పంచాయతీ కార్యదర్శి మల్లేశ్ శనివారం మొరం పోసి పూడ్చివేశారు. అదేవిధంగా ఇతర గ్రామాల్లోనూ చెరువుల వద్దకు వెళ్లే శోభాయాత్ర రోడ్డుపై గుంతలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులు ఆదేశించిన నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శులు ఈ మేరకు చర్యలు చేపట్టారు. చెరువుల వద్ద లైటింగ్ ఏర్పాట్లు చేసుకోవాలని, ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలని అధికారులు సూచించారు.

బాధితులకు పరామర్శ



సిరికొండ: మండల కేంద్రంతో పాటు గోప్య తండాలో పలు బాధిత కుటుంబాలను రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్‌బిన్ హందాన్ శనివారం పరామర్శించారు. ఆయన వెంట పార్టీ మండలాధ్యక్షుడు బాకారం రవి, డీసీసీ కార్యదర్శి ఎర్రన్న, మాజీ జెడ్పీటీసీ మాన్‌సింగ్, రాజారెడ్డి, బాల్‌రాజ్‌నాయక్, మాజీ ఎంపీటీసీ లింబాద్రి, నర్సారెడ్డి, గౌసొద్దీన్, బుచ్చన్న, రమేశ్‌గౌడ్, ఆసిఫ్ తదితరులు ఉన్నారు.

గురుకుల పాఠశాల పరిశీలన



డిచ్‌పల్లి: మండలంలోని దర్మారం(బి) గ్రామంలో ఉన్న మైనార్టీ గురుకుల పాఠశాలను ప్రత్యేక అధికారి యోహన శనివారం పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఎంపీడీవో శ్రీనివాస్, ప్రిన్సిపాల్ ఉన్నారు.

నటేశ్వరశర్మ సంతాప సభ

నిజామాబాద్ రూరల్: తెలుగు కవి అయాచితం నటేశ్వరశర్మ మృతికి స్థానిక సినీ లలిత సంగీత సేవా సంస్థ, 'స్వర సౌరభం' సభ్యులు సంతాప సభను సంస్థ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో గణపతి అశోక్ శర్మ, సముద్రాల రాములు, రాజేశ్వర శర్మ, ప్రసాద్, సుజాత, భాస్కర్ పాల్గొన్నారు.

లంబోదరుడికి ప్రత్యేక పూజలు

సాక్షి, నెట్‌వర్క్: గణేశ్ మండపాల్లో కొలువైన లంబోదరుడికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లా కేంద్రంతో పాటు రూరల్ నియోజకవర్గంలోని గ్రామాల్లో గణేశ్ మండపాల నిర్వాహకులు ప్రతిష్ఠించిన మండపాల వద్ద శనివారం అన్నదానాలు, పూజలు చేపట్టారు. ఖానాపూర్‌లో గణేశ్ మండలి నిర్వాహకులు నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్ గణేశ్ మండలిలో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. డొంకేశ్వర్ మండల కేంద్రంలో ప్రతిష్ఠించిన సత్య (కర్ర) గణపతికి 108 రకాల నైవేద్యాలు సమర్పించారు.



న్యూహౌసింగ్ బోర్డు గణేశ్ మండలిలో పూజలు చేస్తున్న భక్తులు



శ్రీ పవనపుత్ర గణేశ్ మండలి ఆధ్వర్యంలో పూజలు



పడకల్‌లో పూజలు చేస్తున్న గ్రామస్తులు



ధర్పల్లి:మైలారంలో అన్నదానంచేస్తున్న యువకులు



శివపుత్ర గణేశ్ మండలి, కొత్త హౌసింగ్ బోర్డు కాలనీ



నీలకంఠేశ్వరాలయంలో అన్నం వడ్డిస్తున్న ఎమ్మెల్యే



బోర్గాం(పి) పద్మశాలీ సంఘంలో..



ఖానాపూర్: మాజీ మేయర్‌ను సన్మానిస్తున్న సభ్యులు

ఖైరతాబాద్ వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే



సుభాష్‌నగర్: హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ వినాయకుడిని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ శనివారం దర్శించుకున్నారు. తెలంగాణ హిందూ ధర్మ సంస్కృతీ సాంప్రదాయాలకు ఖైరతాబాద్ గణేశ్ ప్రతీకగా నిలుస్తుందన్నారు. ఆయన వెంట ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



జైశ్రీరాం యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో..



అంబేద్కర్ కాలనీలో భారీ డెకరేషన్



ఇందూరు యువత ఆధ్వర్యంలో..



దుబ్బ: హిందూ ఏక్తా గణేశ్ మండలి ఆధ్వర్యంలో..



రిద్ధి సిద్ధి గణేశ్ మండలి ఆధ్వర్యంలో..



యోగేశ్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో..



అరె మరాఠా గణేశ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సెట్టింగ్,



శ్రీ విజయ్ కిసాన్ గణేశ్ మండలి ఆధ్వర్యంలో..



వేంకటేశ్వర గణేశ్ మండలి, న్యూ బ్యాంక్ కాలనీ కంఠేశ్వర్



జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో..



నడిపల్లి తండాలో..



కోటగల్లీ: జై భారత్ సేవా గణేశ్ మండలి ఆధ్వర్యంలో..

మరమ్మతులకు అధికారుల అడ్డు



కోతకు గురైన రోడ్డు

సిరికొండ: కోతకు గురైన రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేపడతామంటే ఆర్అండ్‌బీ శాఖ అధికారులు అడ్డుపడుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. సిరికొండ నుంచి కామారెడ్డి వెళ్లే మార్గంలో కొండాపూర్ అటవీ ప్రాంతంలో వర్షాలకు కల్వర్టు వద్ద రోడ్డు కోతకు గురైంది. తూంపల్లి, కొండాపూర్ గ్రామాలకు చెందిన ప్రజలు ఏ అవసరం ఉన్న నిత్యం వందలాది మంది కామారెడ్డికి రాకపోకలు సాగిస్తుంటారు. కల్వర్టు వద్ద రోడ్డు కోతకు గురి కావడంతో కామారెడ్డి నుంచి సిరికొండ మీదుగా భీంగల్‌కు నడిచే ఆర్టీసీ బస్సులను నిలిపివేశారు. బస్సులు లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఆటోలు లాంటి ప్రైవేటు వాహనాల్లో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. రోడ్డు కోతకు గురైన ప్రాంతం కామారెడ్డి జిల్లా పరిధిలోకి వస్తుంది. ఎక్కువగా రాకపోకలు సాగించేది నిజామాబాద్ జిల్లాకు చెందిన ప్రజలు. వారు ఇటు వైపు రాకపోవడంతో ఇక్కడి ప్రజల బాధలు వారికి పట్టడం లేదు. కోతకు గురైన కల్వర్టు వద్ద ఏర్పడ్డ గుంతల్లో మొరం పోసి మరమ్మతులు చేపడతామంటే ఆర్అండ్‌బీ అధికారులు వద్దంటున్నారని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. మేమే మరమ్మతులు చేయిస్తామని చెబుతున్నారే కానీ రోడ్డు కోతకు గురై పదిహేను రోజులు కావస్తున్నా ఇంత వరకు చేపట్టడం లేదని ఇరు గ్రామాల ప్రజలు వాపోతున్నారు. మరమ్మతులు చేపట్టకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు పడాల్సి వస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కామారెడ్డి జిల్లాకు చెందిన ఆర్అండ్‌బీ అధికారులు స్పందించి మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి



మాట్లాడుతున్న తిరుపతిరెడ్డి

సుభాష్‌నగర్: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి షరతులు లేకుండా రూ.2లక్షల వరకు రుణమాఫీ చేయాలని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పాట్కూరి తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. నగరంలో బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. రూ.2లక్షల రుణమాఫీ, రైతు భరోసాపై చర్చించారు. అనంతరం తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం 50శాతం మంది రైతులకు కూడా రుణమాఫీ చేయలేదని, అనేక సాకులు చూపుతూ కాలయాపన చేస్తుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా ఎకరానికి రూ.7500 చొప్పున రెండు పంటలకు తక్షణమే నిధులు విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. నాయకులు సాయన్న, ముత్యంరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హిందీ దివస్



కేర్ డిగ్రీ కళాశాలలో అధ్యాపకురాలిని సన్మానిస్తున్న సుధాకర్



సిరికొండ ప్రతిభ హైస్కూల్‌లో..



మోపాల్‌లో ప్రదర్శనలను తిలకిస్తున్న ఎంపీడీవో

నిజామాబాద్‌నాగారం/ సిరికొండ/ మోపాల్: నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో ఘనంగా హిందీ భాషా దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ హిందీ అధ్యాపకురాలు కులకర్ణి కళ్యాణిని కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు సన్మానించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్, ప్రిన్సిపాల్ బాలకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు. సిరికొండ మండల కేంద్రంలోని సత్యశోధక్ పాఠశాల, ప్రతిభ హైస్కూల్‌లో హిందీ భాష దినోత్సవ వేడుకలను నిర్వహించారు. హిందీ భాషపై విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులను అందచేశారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో ముందుండాలని మోపాల్ ఎంపీడీవో బి రాములు సూచించారు. మండల శివారులోని కంజర్ తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో ఘనంగా హిందీ దివస్ నిర్వహించారు. విద్యార్థినులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రదర్శన శాలను ఎంపీడీవో ప్రారంభించారు. హిందీ భాషను ప్రతిఒక్కరూ తప్పకుండా నేర్చుకోవాలని ప్రిన్సిపాల్ విజయ లలిత సూచించారు. అనంతరం గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లో అధికారుల తనిఖీలు

నిజామాబాద్‌అర్బన్: జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ వసతి గృహాల్లో అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. వసతి గృహాల్లో విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను వారిని అడిగి తెలుసుకున్నారు. అధికారులు, సిబ్బంది ఉన్నారు.

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	160
		లైవ్	100
స్కిన్‌లెస్	200	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	74,800	వెండి (కిలో)	89,500
22 క్యారెట్స్	69,050		

- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	20	40	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	15	30
బీరకాయ	60	80	దోసకాయ	20	40
దొండకాయ	40	60	ఆలుగడ్డ	30	50
బీర్నిసుకాయ	120	150	గోబిగడ్డ	20	40
కాకరకాయ	50	80	గోబిపువ్వు	30	50
వంకాయ	40	60	బీట్‌రూట్	30	50
పాలకూర	90	140	కరివేపాకు	40	60
మెంతికూర	90	140	చామగడ్డ	40	60
కొత్తిమీర	150	200	గోరుచిక్కుడు	30	50
పుదీనా	70	90	చిక్కుడుకాయ	70	100
క్యాప్సికం	40	60			

- సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	సరిపోదా శనివారం - 1.15,7.15 ఉత్సవం(తెలుగు)- 4.20 35 చిన్నకథ(తెలుగు)-10.30
స్క్రీన్-2	భలే ఉన్నాడే -10.30,7.25 మత్తు వదలరా(తెలుగు)-1.30 ఎ.ఆర్.ఎం.3డీ(తెలుగు)-4.20 10.20
స్క్రీన్-3	35 చిన్నకథ - 10.50,1.50,7.30 మత్తు వదలరా-2(తెలుగు)-10.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	ప్రేమికుడు(తెలుగు)-10.00 మత్తు వదలరా-2-1.30,7.45, 10.45 స్త్రీ(హిందీ)-4.30
స్క్రీన్-2	ఎ.ఆర్ఎం.3డీ(తెలుగు)-12.15, 7.00 సరిపోదా శనివారం -3.25,10.10
స్క్రీన్-3	భలే ఉన్నాడే(తెలుగు)-10.25,7.30 చిన్నకథ కాదు(తెలుగు)-1.25,10.30 మత్తు వదలరా-2(తెలుగు)-4.30
స్క్రీన్ -4	ఉత్సవం(తెలుగు)-11.00,7.15 తుంబడ్(తెలుగు)-2.00 కళింగ(తెలుగు)-4.40
లలితామహల్	సరిపోదా శనివారం (తెలుగు)
దేవి	మత్తు వదలరా-2 (తెలుగు)
నటరాజ్	భలే ఉన్నాడే (తెలుగు)
విజయ్	ఎ.ఆర్.ఎం 3డీ (తెలుగు)

సంక్షిప్తం

వంతెన వద్ద మరమ్మతులు

సిరికొండ: మండలంలోని మీరిబాయి తండా నుంచి నామ్డ తండాకు వెళ్లే మార్గంలో వంతెన వద్ద కోతకు గురైన రోడ్డుకు శనివారం మరమ్మతులు చేపట్టారు. ఎమ్మెల్యే భూపతిరెడ్డి ఆదేశాలతో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు మోజీరాం కోతకు గురైన వంతెన వద్ద మొరం పోసి చదును చేయించారు. నాయకులు దేవి, బాలకిషన్, పింటు, ప్రసాద్, శంకర్, బాలు, వాల్య, రవి, నాగేశ్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ధర్పల్లి: మండల కేంద్రంలో జిల్లా ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరాన్ని శనివారం నిర్వహించారు. శిబిరంలో కీళ్ల ఎముకలు వైద్యుడు మోహన్ రెడ్డి, మత్తువైద్యురాలు సభాహత్ లాచే పాల్గొని రోగులను పరీక్షించారు.156 మందికి వైద్య పరీక్ష నిర్వహించి కావాల్సిన మందులను ఉచితంగా అందజేశారు. మండల వైద్యాధికారి సుశాంత్ రెడ్డి, శిబిరంలో నర్సింగ్ ఆఫీసర్ అరుణ, లత సిబ్బంది ఉన్నారు.

వందేమాతరం పాఠశాల కరెస్పాండెంట్‌కు బెస్ట్ ఎడ్యుకేటర్ అవార్డు

డిచ్‌పల్లి: మండల కేంద్రంలోని వందేమాతరం ప్రైవేటు పాఠశాల కరెస్పాండెంట్ విక్రాంత్ బెస్ట్ స్కూల్ ఎడ్యుకేటర్ అవార్డును శనివారం అందుకున్నారు. హైదరాబాద్ బాలానగర్‌లో డిజిటల్ స్టూడెంట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా నుంచి విక్రాంత్ బెస్ట్ ఎడ్యుకేటర్‌గా ఎంపికయ్యారు. ట్రాస్మా చీఫ్ అడ్వయిజర్ యాదగిరి శేఖర్‌రావు, రాష్ట్ర అధికార ప్రతినిధి సేపూరు జయసింహగౌడ్ చేతుల మీదుగా అవార్డు అందుకోవడం సంతోషంగా ఉందని విక్రాంత్ తెలిపారు.

శ్రీ విజ్ఞాన్ హైస్కూల్ కరస్పాండెంట్‌కు..

ధర్పల్లి: మండలంలోని ప్రాజెక్టు రామడుగు గ్రామంలోని శ్రీ విజ్ఞాన్ హైస్కూల్ కరస్పాండెంట్ కల్లెడ రాజురెడ్డి బెస్ట్ స్కూల్ ఎడ్యుకేటర్ అవార్డును అందుకున్నారు. ఆలిండియా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిజిటల్ శాటిలైట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ నిర్వహణలో చేపట్టిన ది బెస్ట్ స్కూల్ ఎడ్యుకేటర్ అవార్డు ఎంపికలో జిల్లా నుంచి శ్రీ విజ్ఞాన్ హైస్కూల్ కరస్పాండెంట్ కల్లెడ రాజురెడ్డి ఎంపికయ్యారు. శనివారం హైదరాబాద్ బాలానగర్‌లో బెస్ట్ ఎడ్యుకేటర్ అవార్డు ప్రోగ్రాంలో టీఆర్ఎస్ఎంఏ చీఫ్ అడ్వయిజర్ యాదగిరి, శేఖర్ రావు, స్టేట్ స్పోక్ పర్సన్ జైసింహ గౌడ్ చేతుల మీదుగా ఈ అవార్డును రాజురెడ్డికి ప్రదానం చేశారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్తులు రాజురెడ్డిని అభినందించారు.

పండుగలను ప్రశాంతంగా జరుపుకోవాలి

డిచ్‌పల్లి: రానున్న మూడు రోజుల్లో గణేశ్ నిమజ్జనాలు, మిలాద్-ఉన్-నబీ పండుగలు ఉన్న నేపథ్యంలో ప్రజలు, గణేశ్ మండపాల నిర్వాహకులు, ముస్లిం మత పెద్దలు ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని డిచ్‌పల్లి సీఐ మల్లేశ్ సూచించారు. సర్కిల్ కార్యాలయంలో మండపాల నిర్వాహకులు, ముస్లిం మత పెద్దలతో శనివారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎస్సై షరీఫ్ పాల్గొన్నారు.

మహాసభను జయప్రదం చేయండి



ధర్పల్లి: హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో ఈనెల 30న నిర్వహించే పీడీఎస్‌యూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే 50వ వసంతాల మహా సభను విజయవంతం చేయాలని జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్ కోరారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో పోస్టర్‌ను శనివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో రమేశ్, ఆశిష్, దామోదర్, సాయారెడ్డి, అర్చన, రాజేశ్వరి, రాణి, స్నేహలత తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులపై నిరసన

నిజామాబాద్‌నాగారం: రఘునాథపాలెంలో జరిగిన బూటకపు ఎన్‌కౌంటర్‌పై నిజానిర్ధారణకు వెళ్తున్న పౌరహక్కుల సంఘం తెలంగాణ రాష్ట్ర బృందాన్ని అక్రమంగా మణుగూరులో పోలీసులు అరెస్ట్ చేయడాన్ని పౌర హక్కుల సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి అల్గోట్ రవీందర్ శనివారం నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వాస్తవాలను తెలుసుకోకుండా బృందాన్ని అడ్డుకోవడం రాజ్యాంగ హక్కులను తిరస్కరించడమేనని అన్నారు.

'చలో హైదరాబాద్'ను విజయవంతం చేయాలి

నిజామాబాద్‌సిటీ: కార్మికుల హక్కులను నిర్వీర్యం చేసేలా కేంద్రం తీసుకువచ్చే నల్ల చట్టాల అమలును నిరసిస్తూ ఈ నెల 30న నిర్వహించే చలో హైదరాబాద్‌ను విజయవంతంచేయాలని ఐఎఫ్‌టీయూ నేతలు కోరారు. జిల్లాకేంద్రంలోని అర్సపల్లిలో చలో హైదరాబాద్ పోస్టర్లను ఆవిష్కరించారు. రాజలింగం, అఖిల్, ప్రసాద్, రమేశ్, శ్రీను, గంగాధర్, ఇర్ఫాన్, షబ్బీర్ పాల్గొన్నారు.

అంజాగౌడ్ సేవలు మరువలేనివి



నిజామాబాద్‌నాగారం: సీనియర్ జర్నలిస్టు అంజాగౌడ్ సేవలు మరువలేనివని మాజీ న్యాయమూర్తి భరత్ నగేశ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మారుతినగర్ లో స్నేహ సొసైటీలో అంజాగౌడ్ వర్ధంతి సందర్భంగా ఆయన తనయుడు కిశోర్‌గౌడ్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు బిస్కెట్లు, పండ్లు పంపిణీ చేశారు. నాయకులు బిలేందర్ సింగ్, విజయ్ కుమార్, నరేందర్ గౌడ్, సాయి శ్యామ్ పాల్గొన్నారు.

రెగ్యులర్ కోర్సులుగా మార్చండి

నిజామాబాద్‌అర్బన్: గిరిరాజ్ కళాశాలలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ కోర్సులుగా మార్చాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ డిమాండ్ చేశాడు. జిల్లా కేంద్రంలో శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జీజీ కళాశాలలో పీజీ, డిగ్రీ కళాశాలలో పేద, బలహీన వర్గాల విద్యార్థులు చదువుతున్నారని వీరికి సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల ఫీజులు చెల్లించడం ఇబ్బందికరంగా మారిందన్నారు. ప్రభుత్వమే ఫీజులు చెల్లించాలన్నారు. సమావేశంలో నాయకులు వంశి, విష్ణు, సిద్ధార్థ, సాయి పాల్గొన్నారు.

రంగనాథ్‌కు సన్మానం



నిజామాబాద్ రూరల్: జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ మెజీషియన్ రంగనాథ్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా వినుకొండలో బాల గణేశ్ మండలి సభ్యులు శనివారం ఘనంగా సన్మానించారు. మండపం వద్ద రంగనాథ్ చేసిన ఇంద్రజాల ప్రదర్శన చేశారు. లక్ష్మీనరసింహమూర్తి, నారాయణ, రామ్మోహనచారి, ఆనందచారి పాల్గొన్నారు.